# శ్రీ రామ నామము

శ్రీరస్తు శుభమస్తు

రామనామము రామనామము
రమ్యమైనది రామనామము



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

# శ్రీ రామ నామము

శ్రీ రామనామము రామనామము రమ్యమైనది రామనామము।

- - - - - - - - - - - - -

శ్రీమదఖిల రహస్య మంత్ర విశేష ధామము రామనామము।

- - - - - - - - - - - - -

దారి నొంటిగ నడచు వారికి తోడు నీడే రామనామము।

- - - - - - - - - - - - -

నారదాది మహామునీంద్రులు నమ్మినది శ్రీరామనామము।

- - - - - - - - - - - - -

కోరి కొలచిన వారికెల్లను కొంగుబంగరు రామనామము।

- - - - - - - - - - - - -

పాహి కృష్ణా యనచు ద్రౌపతి పలికినది శ్రీరామ నామము।

- - - - - - - - - - - - -

ఆలు బిడ్డల సౌఖ్యమునుకన్న అధికమైనది రామనామము।

- - - - - - - - - - - - -

నీవు నేనను భేదము మేమియు లేక యున్నది రామనామము।

- - - - - - - - - - - - -

ఇడా పింగళ మధ్యమందున ఇమిడియున్నది రామనామము।

- - - - - - - - - - - - -

అండ పిండ బ్రహ్మాండములకు ఆధారమైనది రామనామము।

- - - - - - - - - - - - -

గౌరికిది ఉపదేశ నామము కమలజుడు జపియించు నామము।

- - - - - - - - - - - - -

గోచరంబు జగములోపల గోప్యమైనది రామనామము।

- - - - - - - - - - - - -

బ్రహ్మ సత్యము జగన్మిధ్య భావమే శ్రీరామనామము।

- - - - - - - - - - - -

వాదభేదాతీతమగు వైరాగ్యమే శ్రీరామ నామము।

- - - - - - - - - - - -

భక్తితో భజియించు వారికి ముక్తి నొసగును రామనామము।

- - - - - - - - - - - -

భగవదర్పిత కర్మ పరులకు పట్టుబడు శ్రీరామనామము।

- - - - - - - - - - - -

ఆది మధ్యాంతాధి రహిత యనా సిద్ధము రామ నామము।

- - - - - - - - - - - -

సకల జీవులలోన వెలిగే సాక్షి భూతము రామనామము।

- - - - - - - - - - - -

జన్మ మృత్యు జరాధి వ్యాధుల జక్కబరచును రామ నామము।

- - - - - - - - - - - -

ద్వేష రాగ మోహములను ద్రెంచునది శ్రీరామ నామము।

- - - - - - - - - - - -

ఆంజనేయుని వంటి భక్తుల కాశ్రయము రామనామము।

- - - - - - - - - - - -

సృష్టి స్థితి లయ కారణంబగు సూక్ష్మ రూపము రామనామము।

- - - - - - - - - - - -

ఇష్టజనముల దివ్య దృష్టికి స్పష్టమగు శ్రీరామ నామము।

- - - - - - - - - - - -

సాంఖ్య మెరిగెడి తత్త్వ విధులకు సాధనము శ్రీరామ నామము।

- - - - - - - - - - - -

యుద్ధమందు మహోగ్రరాక్షస యాగధ్వంసము రామ నామము।

- - - - - - - - - - - -

రాకడయు పోకడయు లేనిది రమ్యమైనది రామనామము।

\- - - - - - - - - - - -

ఆత్మ సంయమ యోగ సిద్ధికి ఆయుధము శ్రీరామ నామము।

\- - - - - - - - - - - -

నిర్వికారము నిర్వికల్పము నిర్గుణము శ్రీరామనామము।

\- - - - - - - - - - - -

కోటిజన్మల పాపమెల్లను రూపుమాపును రామనామము।

\- - - - - - - - - - - -

సత్త్వ రజము తమో గుణములకు అతీతమైనది రామ నామము।

\- - - - - - - - - - - -

సంచిత ప్రారబ్ధములను హరియించును శ్రీరామ నామము।

\- - - - - - - - - - - -

కామ క్రోధాది మోహములను కాల్చునది శ్రీరామ నామము।

\- - - - - - - - - - - -

ఆశ విడిచిన తృప్తులకు ఆనందమొసగును రామ నామము।

\- - - - - - - - - - - -

ప్రణవమను "ఓం" కార నాద బ్రహ్మమే శ్రీరామ నామము।

\- - - - - - - - - - - -

మనసు స్థిరముగ నిలప గలిగెడి మంత్ర రాజము రామనామము।

\- - - - - - - - - - - -

జన్మ మృత్యు రహస్యమెరిగి జపించవలె రామ నామము।

\- - - - - - - - - - - -

విషయ వాసనలెల్ల విడిచిన విదితమగు శ్రీరామ నామము।

\- - - - - - - - - - - -

పసితనంబున నభ్యసించిన పట్టుబడు శ్రీరామ నామము।

\- - - - - - - - - - - -

సర్వ మతములలోన నిమిడిన తత్త్వ సారము రామ నామము।

- - - - - - - - - - - -

నిర్మలంబుగా శోధ చేసిన నేర్పడగు శ్రీ రామ నామము।

- - - - - - - - - - - -

విజ్ఞుడగు గురునాశ్రయించిన విశదమగు శ్రీరామ నామము।

- - - - - - - - - - - -

జీవితంబున నిత్య జపముగ చేయవలె శ్రీరామనామము।

- - - - - - - - - - - -

మరణ కాలమునందు ముక్తికి మార్గమగు శ్రీరామ నామము।

- - - - - - - - - - - -

పాలు మీగడ పంచదారల పక్వమే శ్రీరామ నామము।

- - - - - - - - - - - -

ఎందరో మహానుభావుల డెందమాయెను రామ నామము।

- - - - - - - - - - - -

తుంటరి కామాదులను మంటగలుపును రామ నామము।

- - - - - - - - - - - -

మేరుగిరి శిఖరాగ్రమందున మెరయుచున్నది రామ నామము।

- - - - - - - - - - - -

సిద్ధ మూర్తులు మాటి మాటికి చేయునది శ్రీరామ నామము।

- - - - - - - - - - - -

వెంట తిరిగెడి వారికెల్లను కంటిపాపే రామ నామము।

- - - - - - - - - - - -

ముదముతో సద్భక్తి పరులకు మూల మంత్రము రామ నామము।

- - - - - - - - - - - -

కుండలిని భేదించి చూచిన పండు వెన్నెల రామ నామము।

- - - - - - - - - - - -

గరుడ గమనాదులకైనను రమ్యమగు శ్రీరామ నామము।

- - - - - - - - - - - - -

ధాత వ్రాసిన వ్రాత తుడిచెడి దైవమే శ్రీరామ నామము।

- - - - - - - - - - - - -

పుట్ట తానై పాము తానై బుస్సు కొట్టును రామ నామము।

- - - - - - - - - - - - -

అష్ట దళముల కమలమందున అమరియున్నది రామనామము।

- - - - - - - - - - - - -

అచలమై ఆనందమై పరమాణువైనది రామ నామము।

- - - - - - - - - - - - -

జపతపంబుల కర్త్వమైనది జగతిలో శ్రీరామ నామము।

- - - - - - - - - - - - -

జ్ఞాన భూముల నేడు గడిచిన మౌన దేశము రామ నామము।

- - - - - - - - - - - - -

తత్త్వ శిఖరము నందు వెలిగే నిత్య సత్యము రామ నామము।

- - - - - - - - - - - - -

దట్టమైన గాడాంధకారమును రూపుమాపును రామ నామము।

- - - - - - - - - - - - -

పంచభూతాతీతమగు పరమాత్మ తత్త్వము రామ నామము।

- - - - - - - - - - - - -

పండు వెన్నెల కాంతిగలిగిన బ్రహ్మనాధము రామ నామము।

- - - - - - - - - - - - -

నిజ స్వరూపము బోధకంబగు తారకము శ్రీరామనామము।

- - - - - - - - - - - - -

రజతగిరి పతికినేప్పుడు రమ్యమైనది రామ నామము।

- - - - - - - - - - - - -

శివుడు గౌరికి బోధచేసిన చిన్మయము శ్రీరామ నామము।
- - - - - - - - - - - - -
సకల సద్గుణ నిలయమగు పరిపూర్ణ తత్వము రామ నామము।
- - - - - - - - - - - - -
అంబరీషుని పూజలకు కైవల్యమొసగిన రామ నామము।
- - - - - - - - - - - - -
అల కుచేలుని చేతి అటుకుల ఆరగించిన రామ నామము।
- - - - - - - - - - - - -
ఆత్మలో జీవాత్మ తానై అలరుచున్నది రామ నామము।
- - - - - - - - - - - - -
ఆత్మతపమును సల్పువారికి ఆత్మయజ్ఞము రామ నామము।
- - - - - - - - - - - - -
కర్మనేత్ర ద్వయము చేతను కానరానిది రామ నామము।
- - - - - - - - - - - - -
జానకీ హృత్కమలమందున అలరుచున్నది రామ నామము।
- - - - - - - - - - - - -
చిత్తశాంతిని కలుగజేసెడి చిత్స్వరూపము రామ నామము।
- - - - - - - - - - - - -
చావు పుట్టక లేని పదమై వెలుగుచున్నది రామ నామము।
- - - - - - - - - - - - -
ముక్తి రుక్మాంగదున కొసగిన మూలమంత్రము రామ నామము।
- - - - - - - - - - - - -
మూడునదులను దాటువారికి మోక్షలక్ష్మియే రామ నామము।
- - - - - - - - - - - - -
మోహమను మంత్రార్థవిధులకు సోమపానము రామ నామము।
- - - - - - - - - - - - -


Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

చూపు మానస మొక్కటై చూడవలసిన రామ నామము।
- - - - - - - - - - - -
త్రిపుట మధ్యము నందు వెలిగే జ్ఞానజ్యోతియే రామ నామము।
- - - - - - - - - - - -
దూరదృష్టియు లేనివారికి దుర్లభము శ్రీరామ నామము।
- - - - - - - - - - - -
బంధరహిత విముక్తిపథమగు మూలమంత్రము రామ నామము।
- - - - - - - - - - - -
బ్రహ్మపుత్ర కరాబ్జవీణా పక్షమైనది రామ నామము।
- - - - - - - - - - - -
భక్తితో ప్రహ్లాదు డడిగిన వరము నొసగెను రామ నామము।
- - - - - - - - - - - -
నీలమేఘశ్యామలము నిర్మలము శ్రీరామ నామము।
- - - - - - - - - - - -
ఎందుజూచిన యేకమై తావెలయుచున్నది రామ నామము।
- - - - - - - - - - - -
రావాణానుజ హృదయపంకజ రాచకీరము రామ నామము।
- - - - - - - - - - - -
రామతత్వము నెరుగువారికి ముక్తితత్వము రామ నామము।
- - - - - - - - - - - -
వేదవాక్య ప్రమాణములచే అలరుచున్నది శ్రీరామనామము।
- - - - - - - - - - - -
శరణు శరణు విభీషణునకు శరణ మొసగిన రామ నామము।
- - - - - - - - - - - -
శాంతి సత్య అహింసా సమ్మేళనము శ్రీరామ నామము।
- - - - - - - - - - - -

సోమసూర్యాదులను మించిన స్వప్రకాశము రామ నామము।

- - - - - - - - - - - - -

సోహమను మంత్రార్ధవిధుల దోహముక్తియే రామ నామము।

- - - - - - - - - - - - -

ఉపనిషద్వాక్యములచేతనే యొప్పుచున్నది రామ నామము।

- - - - - - - - - - - - -

దాసులను రక్షించుదయగల ధర్మనామము రామ నామము।

- - - - - - - - - - - - -

నాదమే బ్రహ్మాండమంతయు నావరించును రామ నామము।

- - - - - - - - - - - - -

రాక్షసులను తరిమికొట్టిన నామమే శ్రీరామ నామము।

- - - - - - - - - - - - -

మోక్షమివ్వగ కర్తతానై మ్రోగుచున్నది రామ నామము।

- - - - - - - - - - - - -

శాంతితో ప్రార్ధించువారికి సౌఖ్యమైనది రామ నామము।

- - - - - - - - - - - - -

రామనామ స్మరణ జేసిన క్షేమ మొసగును రామ నామము।

- - - - - - - - - - - - -

పెద్దలను ప్రేమించువారికి ప్రేమనొసగును రామ నామము।

- - - - - - - - - - - - -

ఆత్మశుద్ధిని గన్నవారికి అధిక మధురము రామ నామము।

- - - - - - - - - - - - -

గుట్టుగా గురుసేవచేసిన గుణములొసగును రామనామము।

- - - - - - - - - - - - -

బ్రహ్మ విష్ణు మహేశ్వరులకు ఇష్టమైనది రామ నామము।

- - - - - - - - - - - - -

పరమపదము చేరుటకు దారిచూపును రామ నామము।

- - - - - - - - - - - -

తల్లివలె రక్షించు సుజనుల నెల్లకాలము రామనామము।

- - - - - - - - - - - -

జ్ఞానులకు ఆత్మానుభవమను జ్ఞానమే శ్రీరామ నామము।

- - - - - - - - - - - -

రామ నామము రామ నామము రమ్యమైనది రామ నామము।

- - - - - - - - - - - -

మంగళంబి నామకీర్తన శుభకరము శ్రీరామ నామము।

- - - - - - - - - - - -

(మంగళంబగు భక్తితో పాడిన శుభకరంబగు శ్రీరామనామము।)

- - - - - - - - - - - -

ఓం శ్రీరామ జయరామ జయ జయ రామ॥

- - - - - - - - - - - -

రామ నామము రామ నామము రమ్యమైనది రామ నామము।

- = - = - - = - = -

- - - = - - -

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్




(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)



Kiron Type Institute